




# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 23 | ఆగస్టు | 2023 | పేజీలు : 7




# నేడు మెతుకు సీమకు కేసీఆర్

- -అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం
- -దివ్యాంగుల పెన్షన్ పెంపు ఆరంభం
- -చర్చి కాంపౌండ్‌లో బహిరంగ సభ
- -భారీ జన సమీకరణకు ఏర్పాట్లు



సిద్దిపేట , ఆగస్టు 22, మనం న్యూస్ ప్రతినిధి: మెతుకు సీమ కు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల ప్రకటన అనంతరం తొలిసారిగా విచ్చేయనున్న సందర్భంగా ఘన స్వాగతం పలికేం దుకు బిఆర్ఎస్ శ్రేణులు సమాయత్తమవుతు న్నాయి. వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేం దుకు వస్తున్న సీఎం కేసీఆర్ మెదక్ నుంచే పలు సంక్షేమ పథకాలక్షేత్ర స్థాయి అమలును లాంఛనం గా ప్రారంభించనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట. మరోసారి అదే తీర్పును ప్రజల నుండి కోరేందుకు మెదక్ కేంద్రంగా కేసీఆర్ సిద్ధం కావడంతో బిఆర్ఎస్ శ్రేణులన్నీ బాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. మెదక్‌లో కేసీఆర్ టూర్, మిగతా 2లో..

## పల్లె ప్రకృతి వనాలు బాగున్నాయి

### జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్

ములుగు, ఆగస్టు 22, మనం న్యూస్: గ్రామాల్లో నిర్వహిస్తున్న పల్లె ప్రకృ తి వనాలు చాలా బాగున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ అన్నారు. ములుగు మండల పరిధిలోని జప్తిసింగాయిపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామం, నర్సరీలు, గ్రామ పం చాయతీలను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఇందుకు గాను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను అభినందిస్తున్నామ న్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల పెంపకం ద్వారా



పచ్చదనం మరింత పెరుగుతుందన్నారు. ఆమె వెంట వైస్ ఎంపిపి వీరన్న గారి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిఓ నరసింహారావులు ఉన్నారు.

## మైనంపల్లి ఖబర్దార్

### మంత్రి హరీష్‌రావు గురించి మాట్లాడే హక్కు మైనంపల్లికి లేదు



7 లో

# ముదిరాజ్‌లకు మొండిచేయి చూపిన బిఆర్ఎస్

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె భూపాల్



గజ్వేల్, ఆగస్టు 22, మనం న్యూస్ః రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సమాజానికి బిఆర్ఎస్ ప్రభుత్వం మొండిచేయి చూపడం బాధాకరమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె భూపాల్ అన్నారు. ములుగు మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె భూపాల్ మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యేల జాబితాలో ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం నీలం మధు ముదిరాజ్ వంటి అత్యధిక జనాధరణ కలిగిన నాయకులను, ముదిరాజ్ కమ్యూనిటీకి చెందిన నాయకులకు ప్రభుత్వం ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్‌కు ముదిరాజ్‌లు వెట్టి చాకిరీ చేశారని, కేసీఆర్ ముదిరాజ్ సమాజం మీద సవతి ప్రేమ చూపిస్తూ ముదిరాజ్ కులాన్ని కేసీఆర్ కించపరిచారని, ముదిరాజ్ కులాన్ని కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని, వెంటనే సీఎం కేసీఆర్ స్పందించి ముదిరాజ్‌లకు రావాల్సిన ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ఆడపిల్ల ఇంటికి బహుమానం

## దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త దేవిరెడ్డి



దుబ్బాక, ఆగస్టు 22, మనం న్యూస్ః నేటి కాలంలో ఆడపిల్లలు పడితే ఇంటికి బహుమానంగా భావించాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త దేవిరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ ఆదేశాల మేరకు దుబ్బాక మండలంలో ఇందిరమ్మ తోబుట్టు కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 19వ వార్డుకు చెందిన అజ్జ శ్వేత అర్జున్, 14వ వార్డుకు చెందిన దొమ్మాట అంజమ్మ స్వామి, 13వ వార్డుకు చెందిన ఇస్తారుగల్ల ఉమాదేవి ఆంజనేయులు, రాజక్కపేట గ్రామానికి చెందిన శిరీష పర్వరాములు, చీకోడుకు చెందిన పల్లంపల్లి లావణ్య శ్రీధర్‌ల కుటుంబాలకు ఇందిరమ్మ తోబుట్టువు ద్వారా రూ. 5 వేల చొప్పు ఎఫ్‌డి బాండ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే నిరుపేద కుటుంబాలు బాగుపడుతాయన్నారు. నేడు కత్తి కార్తీక గౌడ్ నిరుపేదలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిద్దె భూపాల్ గౌడ్, అశోక్ గౌడ్, ఐరేని సాయితేజ గౌడ్, యాదిరి, మల్లేశం, ఎల్లం పాల్గొన్నారు.



# ఖబడ్దార్ మైనంపల్లి

## మంత్రి హరీశ్‌రావు పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

## మైనంపల్లి పై బగ్గుమన్న బీఆర్ఎస్ నేతలు



హుస్నాబాద్,ఆగస్టు 22,(మనం న్యూస్)ః ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హన్మంతరావు ఖబడ్దార్ అంటూ బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మైనంపల్లి హన్మంతరావు దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. మైనంపల్లి హన్మంతరావు మంత్రి హరీశ్‌రావుకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, మండల అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి, కౌన్సిలర్‌లు, నాయకులు అశోక్ బాబు, ఆకుల వెంకన్న, తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

## మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి



దుబ్బాక, ఆగస్టు 22, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మండలం అచ్చుమాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి తెలిపారు. మంగళవారం రోజున గ్రామ అధ్యక్షులుగా సోమారపు ఎల్లం, ఉపాధ్యక్షులుగా సోమారపు రవి, జనరల్ సెక్రటరీగా మహేందర్‌రావు, ఫిషర్‌మెన్ అధ్యక్షులుగా సొప్పరి ఎల్లం, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దాకయ్య, కిసాన్ అధ్యక్షులు మంద రాజిరెడ్డి, సర్గు నర్సయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా సంపత్, శ్రీకాంత్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా పాతర్ల భాస్కర్, బూత్ అధ్యక్షులుగా సిద్దిపేట నర్సింలు, చింతల ఎల్లం, బాలరాజు, డి. చంద్రం, నారాయణ, ఎం. ఉపేందర్‌రెడ్డి, గుండెల్లి ఆగయ్య, ఎల్లంను నియమించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రటరీ మంద శ్రీనివాస్, చర్ల బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెతుకు సీమకు కేసీఆర్



మొదటి పేజీ తరువాయి..

బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లన్నీ రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌తో కలిసి ఇప్పటికే పూర్తి చేశారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుండి పటాన్‌చెరు నియోజకవర్గం మీదుగా మెదక్ జిల్లా కేంద్రానికి చేరుకోనున్న కేసీఆర్‌కు అడుగడుగునా గుండె గులాబీల స్వాగతం పలికేందుకు బిఆర్ఎస్ శ్రేణులన్నీ ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవాలతోపాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను వేయి పెంచుతూ నిర్ణయం తీసుకోగా దానికి సంబంధించిన అమలును కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. దివ్యాంగులకు నేరుగా కేసీఆర్ పెన్షన్ పెంపుకు సంబంధించిన పత్రాలను అందించడమే కాకుండా దేశంలోనే తొలిసారిగా బీడి కార్మికులతో సమానంగా టేకేదారులు, ప్యాకర్స్‌కు పెన్షన్‌లు ఇచ్చే కార్యక్రమాన్ని సైతం మెదక్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు.

### –ఏర్పాట్లలో హరీష్ బిజీ బిజీ

అభ్యర్థుల లిస్టు ప్రకటన అనంతరం తొలిసారిగా మెదక్ పర్యటనకు వస్తున్న కేసీఆర్ టూర్‌ను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ జన సమీకరణ కోసం హరీష్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్‌కు కంచుకోట కావడం, మెజార్టీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీయే గతంలో చేజిక్కించుకోవడంతో మూడవసారి ఎన్నికల బరిలోకి వెళ్తున్న బిఆర్ఎస్‌కు మెదక్ జిల్లా నుండి పదికి పది స్థానాలను అప్పగించేందుకు హరీష్‌రావు మెదక్ సీఎం టూర్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అభ్యర్థుల ప్రకటన పూర్తి కావడంతో గతంలో ఎప్పుడూ లేని విధంగా జన సమీకరణ చేసి కేసీఆర్‌కు జనమంతా బిఆర్ఎస్ వెంటే ఉన్నారన్న సంకేతాన్నిచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

### –ఏర్పాట్ల పరిశీలన

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర మంత్రి హరీష్‌రావు స్థానిక శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా శాఖల అధికారులతో కేసీఆర్ టూర్‌కు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించడంతోపాటు అన్నీ తానై ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి వెంట మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పటాన్‌చెరు టికెట్ నీలం మధు ముదిరాజ్‌కే కేటాయించాలి

## తెల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్ఎంఆర్ యువసేన

రామచంద్రాపురం, ఆగస్టు 22, మనం న్యూస్ ప్రతినిధిః తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు గ్రామం ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమలలు వేసి నివాళులు అర్పించారు. పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పునరాలోచించి పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయించాలని యువసేన సభ్యులు రవిచారి, రమేష్, బాలకృష్ణలు డిమాండ్ చేశారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులందరూ కలిసి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించి వాటిలో పటాన్‌చెరు నియోజకవర్గంకు నీలం మధు ముదిరాజ్ పేరు లేకపోవడం అందరి హృదయాలను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కోసం నీలం మధు ముదిరాజ్ ఎంతో కష్టపడి పని చేస్తున్రానన్నారు. ఎన్ఎంఆర్ యువసేన ఏర్పాటు చేసి పటాన్‌చెరు నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ప్రకటించకపోవడం విచారకరమన్నారు. కావున సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు అన్ని విధాలుగా ఆలోచించి నలం మధు ముదిరాజ్‌కు పటాన్‌చెరు టికెట్ కేటాయించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సురేష్, మహేష్, రాములు, అనంతయ్య, నర్సింలు, తలారి వెంకటేష్, మన్నె కృష్ణ, యువ కిషోర్, సుభాష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు కేసీఆర్ మొండి చేయి

**-మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఏమైంది?**

**-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్**

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, మనం న్యూస్ః రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తొలి జాబితాలో అగ్రవర్ణాలకు అందలం ఎక్కించిన సీఎం కేసీఆర్ బిసిలకు మొండిచేయి చూపారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న జనాభా ప్రాతిపదికన బిసిలకు బిఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో కనీసం 8 శాతం కూడా టికెట్లు కేటాయించలేదన్నారు. బిసిలకు చట్ట సభల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని, మైనార్టీలకు కూడా అనుకున్న మేరకు సీట్లు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో దొంగ దీక్షలు చేపట్టి నేడు రాష్ట్రంలో మహిళలకు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు నాయయం జరిగేలా సీట్ల కేటాయింపు ఉంటుందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో ఆర్డినేటర్ దాసరి రాజు, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, పట్టణ యువజన అధ్యక్షులు గయజుద్దీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేత

**బీజేపి మండల ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి**



తొగుట, ఆగస్టు 22, మనం న్యూస్ః నిరుపేద కుటుంబాలకు బీజేపి పార్టీ పక్షాన అండగా ఉంటామని, ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో బాధిత కుటుంబాలకు బియ్యం అందజేశామని మండల బీజేపి పార్టీ ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి మంగళవారం తెలిపారు. తొగుట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మ్యాడబోయిన రాజగౌడ్, కర్రోళ్ల బాలవ్వ కుటుంబ సభ్యులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో బాధిత కుటుంబాలకు 75 కేజీల చొప్పున 150 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం స్వామిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారికి మరేదైనా అవసరమైన పక్షంలో బీజేపి పార్టీ పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూత్ అధ్యక్షులు గుల్ల రాజు, బీమరి నర్సింలు, ఎయ్య సంతోష్, స్వామి గౌడ్, మండల స్వామి, అల్వాల రాజేష్, ఉప్పరి నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## దామోదర రాజనర్సింహకు శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, ఆగస్టు 22, మనం న్యూస్ః జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహకు మంగళవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పదవులలో అత్యున్నత పదవులలో ఒక్కటైన జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా పని చేసిన దామోదర రాజనరసింహకు ఈ పదవి రావడం గర్వించదగ్గ విషయమని, కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం తెలంగాణ ప్రాంతం నుండి పార్టీ కేంద్ర స్థాయిలో ఉన్నత పదవి ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు.

## దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



చేర్యాల, ఆగస్టు 22, మనం న్యూస్ః చేర్యాల పట్టణ కేంద్రంలో దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం ఆధ్వర్యంలో చేర్యాల, కొమురవెల్లి, దూల్మిట్ట, నాలుగు మండలాలను కలిపి నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా వెంకి కనకయ్య, గౌరవ అధ్యక్షులు నవజీవన్, ఉపాధ్యక్షులుగా దాసు మహేందర్, తాడెం యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు నవీన్ కుమార్, కోశాధికారిగా ముస్త్యాల పర్శరాములు, సలహాదారులుగా పాకాల జాకబ్, మల్గిరి బిక్షపతి, చింతల విజయ్‌కుమార్, మైసంపల్లి, నాగరాజు, కర్రోల్ల అన్నమ్మ, పిఆర్‌ఓ జీడికంటి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. అనంతనం డిడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం మాట్లాడుతూ దళిత వర్కింగ్ జర్నలిస్టు సొసైటీ చేర్యాల డివిజన్ నూతన కమిటీకి అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ దళిత జర్నలిస్టులను సూచిస్తూ జర్నలిజంలో నిజాయితీగా వార్తలను రాస్తూ జర్నలిజం విలువలను కాపాడాలన్నారు.



## అక్రమంగా ఆలయాలను కూల్చివేస్తే సహించేది లేదు

**విహెచ్‌పి, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిరసన**

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, మనం న్యూస్ః అక్రమంగా ఆలయాలను కూల్చివేస్తే ఉపేక్షించేది లేదని మెదక్ విభాగ్ సహ కార్యదర్శి గ్యాదరి రాజారాం అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి మెరుపు గుట్టపై ఉన్న పురాతన లక్ష్మీనరసింహ దేవాలయాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ దాదాపు 15 ఎకరాల గుట్టను అక్రమ మైనింగ్ తవ్వకాల పేరుతో మట్టిని తరలిస్తున్నారన్నారు. గుట్టపై వందల సంవత్సరాల క్రితం వెలిసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని కూల్చివేశారని, మట్టి తవ్వకాల పేరుతో దేవాలయాలను కూల్చివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆలయానికి సంబంధించిన స్తంభాలు బొందలో పడేశారని, ఈ అక్రమదారులపై ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకొని అక్కడి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. గుట్ట స్థలాన్ని స్వామి వారి ఆలయానికి కేటాయించాలని విహెచ్‌పి, బజరంగ్‌దళ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆలయ నిర్మాణం చేపట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేష్, శ్రీనివాస్, ధర్మప్రసాద్, సత్యం, మిట్టపల్లి గ్రామస్తులు, కార్యకర్తలు

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

కొండపాక, ఆగస్టు 22, మనం న్యూస్ః కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెర్గోజు కృప చరణ్ (26) అనే యువకుడు మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన కృప చరణ్ సిద్దిపేటలో ఫ్రేమ్ వర్క్‌షాపు నిర్వహిస్తున్నాడు. తండ్రి చంద్రమౌళి సంవత్సరం క్రితం మృతి చెందాడు. తండ్రి చేసిన అప్పులతోపాటు తాను నడిపిస్తున్న దుకాణం సరిగా నడవక అప్పులయ్యాయి. సుమారు పది లక్షల వరకు అప్పులు పెరగడంతో కలత చెందిన ఆయన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు**



చేర్యాల, ఆగస్టు 22, మనం న్యూస్ః మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని బాలికల పాఠశాల, చుంచనకోట, వీరన్నపేట, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించి కమిటీలు, మెంబర్‌షిప్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను బోధించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న వంట కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, స్కావెంజర్‌ల సమస్య తీవ్రంగా బాధిస్తుందన్నారు. వీరన్నపేట పాఠశాలలో మరుగుదొడ్లు, ప్రహారీగోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆత్మకూరి హరికృష్ణ, నాయకులు వెల్ది సాయికిరణ్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సర్పంచ్ మృతి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, మనం న్యూస్ః అనారోగ్యంతో సర్పంచ్ మృతి చెందిన సంఘటన మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వెల్కటూర్ గ్రామ సర్పంచ్ మల్లమారి ఎల్లవ్వ (63) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. చికిత్స నిమిత్తం ఇటీవల ప్రభుత్వాసుపత్రిలో చేర్చి చికిత్స అందించగా మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ మృతి పట్ల ఎంపిటిసి, ప్రజాప్రతినిధులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

# మానవ సేవే మాధవ సేవ

## సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి



మద్దూరు, ఆగస్టు 22, మనం న్యూస్ః మానవ సేవే మాధవ సేవ అని, ఆపదలో ఉన్న సాటి మనిషికి సాయం చేయడమే నిజమైన సేవ అని ఉమ్మడి మద్దూరు ఎంపిపి, సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి అన్నారు. గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తానన్న నేపథ్యంలో ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నారు. తమ సొంత గ్రామమైన నర్సాయపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల ఆనందం అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించాడు. విషయం తెలుసుకున్న ఎంపిపి బద్దిపడగ కృష్ణారెడ్డి, సర్పంచ్ లలిత కృష్ణారెడ్డి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరం సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, వార్డు సభ్యులు శ్రీనివాస్, ఏలీషా, భాస్కర్, రేషన్ డీలర్ బాదల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



దౌల్తాబాద్, ఆగస్టు 22, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు గొల్లపల్లి నగేష్ తండ్రి గొల్లపల్లి లింగయ్య నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మంగళవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి లింగయ్య హఠాన్మరణం చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానన్నారు. అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో బీజేపి మండల అధ్యక్షులు పోతురాజు కిషన్, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ గౌడ్, అనిల్‌రెడ్డి, ప్రసాద్ రావు, చేగుంట వైస్ ఎంపిపి రామచంద్రన్, భానుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



మిరుదొడ్డి, ఆగస్టు 22, మనం న్యూస్ః మిరుదొడ్డి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొట్టం కోటేశ్వర్ కుటుంబాన్ని మంగళవారం సీనియర్ జర్నలిస్టు పులిమామిడి (కిష్టాపూర్ మాజీ సర్పంచ్) రాజ్‌గోపాల్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. యువకుడు కోటేశ్వర్ మృతి చెందడం చాలా బాధాకర మన్నారు. ఆయన వెంట బీజేపి నాయకులు పానుగంటి శ్రీనివాస్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్టులతో రైతుల సాగునీటి కష్టాలు తీరుతాయి

## -మహారాష్ట్ర సభ్యుల బృందం ప్రశంస

## -మల్లన్న సాగర్‌ను సందర్శించిన మహారాష్ట్ర సభ్యుల బృందం

తొగుట, ఆగస్టు 22, మనం న్యూస్ః తెలంగాణ రైతులకు ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టుల ద్వారా సాగునీటి కష్టాలు తీరుతాయని మహారాష్ట్ర సభ్యుల బృందం కొనియాడారు. మంగళవారం తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామంలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టును, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, చేసిన నీటిపారుదల వ్యవస్థపై అధ్యయనంలో భాగంగా మహారాష్ట్రకు చెందిన వంద మంది సభ్యులతో కూడిన బృందం మల్లన్న సాగర్ ప్రాజెక్టును సందర్శించి అధికారుల నుండి ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డ వద్ద గోదావరి వద్ద నుండి పది పంపుహౌజ్‌లతో నీటిని ఎత్తిపోసి కొండపోచమ్మ వరకు సరఫరా చేస్తున్న మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు లిఫ్ట్ పథకం గురించి వారికి వివరించారు. పంపుల కెపాసిటీ, లిఫ్టింగ్ ఎత్తు, నీటి లిఫ్టింగ్ పరిమాణం గురించి వారికి వివరించారు. ప్రతి గ్రామంలోని మార్గమ్యధలో ఉన్న సరస్సులు, నీటి వనరులను అనుసంధానించే ట్యాంకులను సక్రమంగా నింపడం ద్వారా కాలువ ఆయకట్టుకు అందించడం కోసం సంవత్సరానికి 240 టిఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు ఈ పథకం రూపొందించబడిందని, ఈ పథకంలో 147 టిఎంసీల నిల్వ సామర్థ్యం ఉందని, దీని వల్ల వర్షాభావ పరిస్థితులతో సంబంధం లేకుండా రైతులకు అవసరమైనపుడు నీటిని సరఫరా చేయవచ్చన్నారు. ఆయకట్టుకు లబ్ధి చేకూర్చిన పలు అంశాలను వివరించారు. రైతుల ప్రయోజనాల



కోసందేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద ప్రాజెక్టును నిర్మించలేదని ప్రతినిధుల బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇంత వేగంగా ఇంతటి భారీ ప్రాజెక్టును పూర్తి చేయడంలో తెలంగాణ ప్రభుత్వ అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్ఈ వేణు, బస్వరాజ్, ఈఈ సాయిబాబా, డిఈఈ శ్రీనివాస్‌రావు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# నూతన ఎంఆర్ఓను సన్మానించిన బీజేపి నాయకులు



జగదేవ్‌పూర్, ఆగస్టు 22, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల ఎంఆర్ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రవణ్‌కుమార్‌ను బీజేపి సీనియర్ నాయకులు కప్పెర ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ పరంగా మంచి సేవలు అందించి ప్రజల మెప్పు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గర్నెపల్లి కృష్ణమూర్తి, బీజేపి పార్టీ జగదేవ్‌పూర్ మండల అధ్యక్షులు కోదండం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## కర్ణాటక బీజేపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి



పాపన్నపేట, ఆగస్టు 22, మనం న్యూస్ః రాబోయే ఎన్నికల్లో బీజేపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని భారతీయ జనతా పార్టీ కర్ణాటక ఉడిపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి పాపన్నపేట పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం పాపన్నపేట మండలంలో పర్యటించిన ఆయన మొదటగా ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను దర్శించుకొని వివిధ గ్రామాల్లో బీజేపి పార్టీ ప్రముఖలను కలిసి మండలంలో పార్టీ పరిస్థితిని గురించి చర్చించారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని సూచించారు. కొన్నిసార్లు అసాధ్యాలు సైతం సుసాధ్యమవుతాయని, కష్టపడితేనే ఫలితం దక్కుతుందన్నారు. బీజేపి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని, క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉందనే విషయాన్ని జాతీయ నాయకత్వానికి వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు బై ఒడ్ల సత్యనారాయణ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులుసుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, పార్లమెంట్ విస్తారక్ రిషి, నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్, నాయకులు ఆకుల సుధాకర్, బిక్షపతి, నీరుడి సత్యనారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

## -రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం

## -గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి

గజ్వేల్, ఆగస్టు 22, మనం న్యూస్ః విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకొని ఉండాలని, రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి అన్నారు. సిద్దిపేట సిపి శ్వేత ఆదేశానుసారం మంగళవారం గజ్వేల్‌లోని పాఠశాల సెయింట్ జోసెఫ్ స్కూల్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు ఆపటించి రోడ్డుకు ఇరు వైపులా ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను పాటిస్తూ నడవాలన్నారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత గురించి తమ తల్లిదండ్రులకు వివరించాలని, వీలైనంత వరకు నెమ్మదిగా వెళ్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అతివేగంగా వాహనాలు



నడపడం ద్వారా మనతోపాటు ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాహనాలను నెమ్మదిగా నిబంధనలకు లోబడి నడిపించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బ్రిజిత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడు భూముల పట్టాలు లబ్ధిదారులకు అందించాలి

### -అనాథలుగా మారిన చిన్నారులను ఆదుకుంటాం
### -నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దౌల్తాబాద్, ఆగస్టు 22, మనం న్యూస్ః పోడు భూముల పట్టాలను ప్రభుత్వం లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగాయపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం రోజున





ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఎన్‌ఆర్‌జిఎస్ నిధులు రూ.11 లక్షలతో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని సిడిపి నిధులు రూ.10 లక్షలు కలిపి భవనాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. తండావాసులకు పోడు భూములు ఎక్కువ ఉంటాయి కాబట్టి వారికి త్వరలోనే పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూముల విషయమై కలెక్టర్‌తో మాట్లాడి పట్టాలు అతి త్వరలోనే అందేలా చూస్తామన్నారు. అనంతరం ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల దొడ్డి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమార్తెలు ముగ్గురు అనాథలుగా మిగిలిపోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తండ్రిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న పిల్లలను



అనాథలుగా మార్చవద్దని, వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. పిల్లలకు ఎల్లవేళలా తాము అండగా నిలిచి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లల బాగోగుల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయం అందించి ఎమ్మెల్యే తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగాయపల్లి తండా గ్రామ సర్పంచ్ బానోతు దేవి యాదగిరి, సెక్రటరీ ప్రత్యూష, మండల పార్టీ అధ్యక్షులు కిషన్, ఎంపిటిసి లక్ష్మీ నరసమ్మ, నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, ప్రసాద్‌రావు, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, అనిల్‌రెడ్డి, స్వామి, కన్నారెడ్డి, భాను, రాజిరెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతికతను సద్వినియోగపరుచుకోవాలి

### -గజ్వేల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి శ్వేత
### -కేసును చేదించిన పోలీసులకు సిపి అభినందన



గజ్వేల్, ఆగస్టు 22, మనం న్యూస్ః రోజురోజుకు పోలీస్ శాఖలో అందుబాటులోకి వస్తున్న శాస్త్ర సాంకేతికతను సద్వినియోగం చేసుకొని కేసులను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. మంగళవారం రోజున గజ్వేల్ పోలీస్ స్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రో యాక్టివ్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ , బ్లూకోల్ట విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని, పరిశోధనలో ఉన్న కేసులను త్వరగా చేదించాలని సూచించారు. త్వలరో అసెంబ్లీ ఎన్నిక సందర్భంగా పోలీస్ స్టేషన్‌ల తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా అనుమానితులు, రౌడీలు, కేడీలు వంటి వారిపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, సిసిటిఎన్‌ఎస్ ద్వారా ప్రతి రోజు కోర్టు డిస్పోజల్ ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి రమేష్, సిఐ జాన్‌రెడ్డి, అదనపు సిఐ రంగకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

#### కేసును ఛేదించిన పోలీసులు

జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ ప్రేమ జంట మాట్లాడుకుంటుండగా పోలీస్ వేషంలో వచ్చి యువకుడిని బెదిరించి యువతిని గ్రామ శివారులోకి తీసుకువెళ్లి బలవంతంగా మానభంగం చేసిన ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. గజ్వేల్ ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక టీమ్ సాంకేతికత ఆధారంగా నిందితుడిని హైదరాబాద్ బోడుప్పల్ యాదవ్ బస్తీకి చెందిన చింతల చంద్రయ్య అలియాస్ చందుగా గుర్తించి అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసును చేదించిన రూరల్ సిఐ జానకిరాంరెడ్డి, జగేదవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందిని అభినందించి నగదు రివార్డు అందజేశారు.

## దామోదర్ రాజనర్సింహకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

సిద్దిపేట, ఆగస్టు 22, మనం న్యూస్ ప్రతినిధిః జాతీయ కాంగ్రెస్ పార్టీ శాశ్వత ఆహ్వానితులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ నియామకం పట్ల సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, మార్క సతీష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా దామోదర్ రాజనర్సింహా నియామకానికి సహకరించిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రం లో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజాక్షేత్రంలో బీజేపి, బిఆర్‌ఎస్‌లకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరామ్, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు ఉడుత



జయంత్, ఎన్‌ఎస్‌ఐ మండల అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్నది బీజేపి ప్రభుత్వమే

### మహారాష్ట్ర బీజేపి ఎమ్మెల్యే పంకజ్ రాజేష్ గోయల్

గజ్వేల్, ఆగస్టు 22, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రజలు నేడు బీజేపి వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి పార్టీ అధికారంలోకి రానున్నదని గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, మహారాష్ట్ర వర్ధా ఎమ్మెల్యే పంకజ్ రాజేష్ గోయల్ అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగదేవ్‌పూర్, మార్కుక్ మండలాల ముఖ్య నేతలతో ఎస్‌వి ఫంక్షన హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజల్లో బిఆర్‌ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని, బిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గ్రామాల్లో బీజేపి బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమం చేప





ట్టడం జరుగుతుందని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అదే విధంగా బిఆర్‌ఎస్ చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు చెప్పడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీజేపి పని చేస్తుందన్నారు. అనంతరం దళితబంధు, గృహలక్ష్మి అర్హులందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చే సి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, కప్పర పరసాద్‌రావు, బీజేపి బిసి సెల్ ఉపాధ్యక్షులు గర్నెపల్లి కృష్ణమూర్తి, పార్టీ ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాములు, బీజేపి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కుక్ మండల అధ్యక్షులు రమేష్, మండల ఇంచార్జ్ శ్రీనివాస్, బీజేవైయం మండల ప్రధాన కార్యదర్శి గణేష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు కుమార్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**-అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎంకు కృతజ్ఞతలు**

**-సంబరాలు జరుపుకున్న రూరల్ మండల ప్రజాప్రతినిధులు**



సిద్దిపేట రూరల్, ఆగస్టు 22, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రానికి ఐకాన్‌గా సిద్దిపేటను అభివృద్ధి చేస్తున్న మంత్రి హరీష్‌రావుకు మరోసారి సిద్దిపేట శాసన సభ అభ్యర్థిగా ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు సిద్దిపేట రూరల్ మండల ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హరీష్‌రావును అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా స్వీట్లు పంచుకొని సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హరీష్‌రావుకు నియోజకవర్గ ప్రజలందరూ మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపిస్తారని మారెడ్డి రవిందర్‌రెడ్డి ప్రకటించారు. అనునిత్యం ప్రజల వెన్నంటి ఉండి వారితో మమేకమై ఉండే మంత్రి హరీష్‌రావుకు భారీ మెజార్టీని ఇచ్చి రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎమ్మెల్యేగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.




## సమన్యాయం పాటించేవాడే జర్నలిస్టు

**సీఎం ప్రకటన సరైంది కాదు: ఐజేయు, టియూడబ్ల్యూజే**

సిద్దిపేట, ఆగస్టు 22, మనం న్యూస్ ప్రతినిధిః సీఎం కేసీఆర్ విలేకర్ల సమావేశంలో జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు ఇస్తున్న మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను ఇచ్చేది లేదని ప్రకటించడం సమర్థనీయం కాదని ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, టియుడబ్లూజే అధ్యక్ష కార్యదర్శులు నగునూరు శేఖర్, విరాహత్ అలీలు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మీడియా సంస్థల ఎడిటోరియల్ పాలసీకి జర్నలిస్టులను జవాబుదారీ చేయడం అసంబద్ధమని పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతున్న ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యే జీతభత్యాలను, సౌకర్యాలను, నియోజకవర్గ అభివృద్ధి పనులను నిలిపివేస్తారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి అందరినీ సమదృష్టితో చూసినప్పుడే గౌరవంగా, హుందాగా ఉంటుందన్నారు.



## గోకుల్ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం

**ఉచితంగా వైద్య శిభిరం నిర్వహణ**

సంగారెడ్డి, ఆగస్టు 22, మనం న్యూస్ః గోకుల్ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీహరి అన్నారు. మంగళవారం ఓ.డి.ఎఫ్ కాలనీ తెలంగాణ టౌన్‌షిప్ ఎదురుగా ఎనహెచ్ 65 సర్వీసర్ రోడ్ మల్కాపూర్ క్రాస్‌రోడ్డులోని గోకుల్ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. జి. శ్రీహరి మాట్లాడుతూ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉచితంగా కన్సల్టెన్సీ ఫీజు లేకుండా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పలు రకాల వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేస్తున్నామన్నారు. నేడు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఆరు నెలలలోపు ఏవైనా ఆపరేషన్ చేయాల్సిన అవసరం వస్తే 25 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. తమ ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, సంవత్సర కాలంలో ఎన్నో క్రిటికల్ ఆపరేషన్‌లు చేసి విజయవంతం చేశబూమన్నారు. ఆసుపత్రిలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, జనరల్ న్యూరో ఫిజీషియన్, సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, పల్మనాలజీ, జనరల్ సర్జరీ, డెంటల్ సర్జన్, డెర్మటాలజిస్ట్, కార్డియాలజీ, పీడియాటిక్స్, ప్లాస్టిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో డయాలసిస్ సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకుల్ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిఈఓ సుజాత, డా. రాగిని, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## కేసీఆర్‌పై ముదిరాజ్‌ల మండిపాటు

**సీట్ల కేటాయింపులో ప్రభుత్వం విఫలం**



పటాన్‌చెరు, ఆగస్టు 22, మనం న్యూస్ః రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేటాయించిన ఎమ్మెల్యే స్థానాల్లో ఒక్కటి కూడా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క టికెట్ కూడా ఇవ్వకపోవడంపై ముదిరాజ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవనంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలోనైనా ఐదు నుండి పది సీట్లు ముదిరాజ్ సామాజిక వర్గానికి కేటాయించాలని ముదిరాజ్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుల కుమార్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు నుండి నీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని సంఘం నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 60 లక్షలకు పైగా ఉన్న ముదిరాజ్‌లకు అన్యాయం చేయడం సరికాదన్నారు. పటాన్‌చెరు టికెట్‌ను 600 కోట్లకు అమ్ముకున్నారని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు నాగరాజు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం సభ్యులు మహేష్, యేటయ్య పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యాత

**ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్ శ్రీనివాస్**



గజ్వేల్, ఆగస్టు 22, మనం న్యూస్ః ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సముత్యలకు కృషి చేసిన వారిమవుతామని 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున ముస్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ శ్రీనివాస్ ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో హరితహారం ద్వారా రాష్ట్రంలో హరిత విప్లవం మొదలైందని, పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా సంరక్షించాలన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన హరితహారం ద్వారా తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చని చెట్లతో వాతావరణం ఆహ్లాదకరంగా మారిందన్నారు.

## అవగాహన ఒప్పందం



ములుగు, ఆగస్టు 22, మనం న్యూస్ః ములుగు మండల కేంద్రంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయంలో హైదరాబాద్ కూకట్‌పల్లి సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్‌ల మధ్య మంగళవారం రోజున పరస్పర అవగాహన ఒప్పందం కుదిరిందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. నీరజ ప్రభాకర్ అన్నారు. ములుగు విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ వారు ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థల ప్రయోగశాలలను మౌలిక సదుపాయాల సౌకర్యాలను పొందేందుకు సహకరించుకోవడం కోసం దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కవిత రాజేష్, భగవాన్, కిరణ్‌కుమార్, సంజీవన్‌లు ఉన్నారు.

# మైనంపల్లి ఖబర్దార్

## మంత్రి హరీష్‌రావు గురించి మాట్లాడే హక్కు మైనంపల్లికి లేదు

సిద్దిపేట, ఆగస్టు 22, మనం న్యూస్ ప్రతినిధిః ప్రజల నాయకుడిగా పేరొందిన మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి మాటలు సహించరానివని, మరోసారి పునరావృతమైతే ఖబర్దార్ అని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. రూరల్ మండల ప్రజాప్రతినిధులతో కలిసి ముస్తాబాద్ చౌరస్తా వద్ద మైనంపల్లి వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ అధికార దాహం కోసం మైనంపల్లి హనుమంతరావు నీచమైన కూతలు కూస్తున్నాడన్నారు. హరీష్ అభిమానులు అనుకుంటే మైనంపల్లి హనుమంతరావు రాష్ట్రం నుంచి పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రి హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే సిద్దిపేట, మెదక్, ఎక్కడా కూడా తిరగనివ్వమన్నారు. సిద్దిపేట అంటే ఏంటో, సిద్దిపేట అభివృద్ధి ఏంటో సిద్దిపేటకు వచ్చి చూడాలని, హరీష్‌రావుపై ప్రజలకున్న అభిమానం ఎంత ఉందో తెలుస్తుందన్నారు. అలుపెరుగకుండా నియోజకవర్గంలోనే ఉంటూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మంత్రి హరీష్‌రావుపై అవాకులు చవాక్కులు పేలిస్తే పుట్టగతులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





–కొండపాకలో.... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రోజుకు పద్దెనిమిది గంటలు పని చేస్తున్న మంత్రి హరీష్‌రావు గురించి మాట్లాడే హక్కు మైనంపల్లి హనుమంత్‌రావుకు లేదని ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ పేర్కొ న్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మంత్రిపై చేసిన వ్యాఖ్యల ను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న మైనంపల్లికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇంకోసారి నోరు జారితే మహిళలు తరిమి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

–మిరుదొడ్డిలో... మంత్రి హరీష్‌రావును విమర్శించే స్థాయి మైనంపల్లికి లేదని పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాస్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మైనంపల్లిని నగర బహిష్కరణ చేసిన గత విషయాన్ని మర్చిపోకూడదన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన టీఆర్ఎస్ పార్టీపైనే విమర్శలు చేయడం సరికాదన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ మెదక్ జిల్లాలో చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీపై, మంత్రి హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. అదేవిధంగా నోటికి వచ్చినట్లు మాట్లాడితే రానున్న రోజుల్లో పుట్టగతులుండవన్నారు.






# చింతా ప్రభాకర్‌కు అభినందనల వెల్లువ



సంగారెడ్డి, ఆగస్టు 22, మనం న్యూస్ః బిఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను ప్రకటించడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో పలువురు చింతా ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, కొండాపూర్ మండలాల నుండి కార్యకర్తలు చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని స్వర్ణకారుల సంఘం సభ్యులు, తాపి మేస్త్రీల సంఘం, ఆర్పిలు, సంయుక్త ఇంటర్‌నేషనల్ స్కూల్ సిబ్బంది, కొండాపూర్ మండల, సంగారెడ్డి పట్టణ నేతలు చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసారి భారీ మెజార్టీతో చింతా ప్రభాకర్ గెలవడం ఖాయమన్నారు.

# 100 రోజులు కష్టపడండి..విజయం మనదే

- ప్రతి కార్యకర్త కష్టపడాలి
- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది

కోహెడ,ఆగస్టు 22,(మనం న్యూస్)ః బీజేపీ కార్యకర్తలందరూ 100 రోజులు కష్టపడండి...విజయం మనదే అంటూ ఉత్తరప్రదేశ్ మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది అన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మండల కమిటీ, బూత్ కమిటీ, మోర్చల కమిటీ, శక్తి కేంద్రాల ఇంచార్జీ, విస్తారక్‌లతో ఆయన సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనను ప్రజలకు వివరిస్తూ బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టత, విజయం కోసం కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశానుసారంగా గ్రామాల్లో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్‌ల పని తీరులో వారికి జరిగే కష్ట నష్టాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సంపర్క్ సే సంవాగ్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ బీజేపీ నాయకుడు డా.ఇంద్రసేనరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ సింగిరెడ్డి మల్లారెడ్డి, అయోధ్య రామమందిరం కరసేవకు వెళ్లిన వనపర్తి మల్లేశం డా.తిరుపతిరెడ్డి, కనకండ్ల శ్రీనివాస్‌లతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప, తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, పిల్లి నర్సయ్యగౌడ్, జాలిగం రమేశ్, చేను తిరుపతి, మ్యాకల రజనీకాంత్‌రెడ్డి, బండ జగన్‌యాదవ్, దావా శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, కంది సత్యనారాయణరెడ్డి, తదితరులున్నారు.




# గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ పెద్దపీట

- ఎంపీపీ కొక్కుల కీర్తి



కోహెడ,ఆగస్టు 22,(మనం న్యూస్)ః గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి–సురేశ్ అన్నారు. మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో డిఎమ్ఎఫ్‌టి నిధులు రూ.10 లక్షలు మంజూరీ అయ్యాయి. గ్రామంలోని పలు వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ కీర్తి భూమిపూజ చేసారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆమె కొనియడారు. రానున్న ఎన్నికల్లో సైతం సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఆమె కోరారు. అభివృద్ధి చేసే నాయకుడు మన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అని ఆమె అన్నారు. మూడవ సారి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారని ఆమె తెలిపారు. కావున ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ గెలుపుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగరాజు శ్యామల, గ్రామ సర్పంచ్ ఓరుగంటి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సుతారి కళ్యాణి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులున్నారు.